

www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 21, జూలై 2024 | పేజీలు: 04

## నేడు భాగ్యనగరంలో



# బోనాల జాతర



### నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

- అత్యంతంత సుందరగా ఆలయ అలంకరణ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- సీసీ కెమెరాల ఏర్పాటు..
- పటిష్ట బందోబస్తు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 20:

ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత 2, 3 రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మిగతా 2లో..



## 60కేజీల గంజాయి

# పట్టివేత

- నలుగురు నిందితుల అరెస్ట్
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్..

తొర్రూర్,(నేటి ఫోకస్ న్యూస్)-జూలై 20:

**అంతర్గత సమాచారం మేరకు** తొర్రూరు పట్టణ సీఐ సంజయ్ ఆధ్వర్యంలో తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్, సెకండ్ ఎస్ఐ రాంజీ నాయక్, నెల్లికుదురు ఎస్సై క్రాంతి కుమార్, దంతాలపల్లి ఎస్సై పిల్లల మర్రి రాజు నర్సింహులపేట ఎస్సై గుండ్రాతి సతీష్, పెద్దవంగర ఎస్ఐ మహేష్ తొర్రూర్ పట్టణ శివారులోని గోపలగిరి క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో బొలోరో వాహనాన్ని తనిఖీ మిగతా 2లో..



## వాహనాలు తనిఖీ చేస్తుండగా 10గ్రాముల డ్రగ్స్‌తో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్..

4లో

## ప్రభుత్వ సలహాదారులుగా

# కేశవరావు ప్రమాణస్వీకారం

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 20:

సచివాలయంలో ప్రభుత్వ సలహాదారునిగా ప్రమాణ స్వీకారం చేసిన కేశవరావు కు శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్చం అందించిన కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, పెద్దపల్లి మిగతా 2లో..



# 60కేజీల గంజాయి పట్టివేత



(మొదటిపేజీ తరువాయి..)

చేయగా గంజాయి లభించడంతో తొర్రూర్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి హాజరైన సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు ప్రాంతం నుండి తెలంగాణకు గంజాయి తరలిస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ముఠా అరెస్టు చేశామని నిందితులను ప్రవేశపెట్టారు. అంతేకాకుండా పట్టణ కేంద్రంలోని దుబ్బ తండ దగ్గర ఉదయం 9 గంటల సమయాన వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమం లో ఒక బోలోరో వాహనం అను మానాస్పదంగా స్పీడుగా వస్తుం డగా అతి వాహనాన్ని ఆపడంతో అందులోని నలుగురు (ఇద్దరు మగవారు ఇద్దరు ఆడమనుషులు) పారిపోయేందుకు ప్రయత్నం చేయగా వెంటనే వారిని అదుపు లోకి తీసుకొని వారి బోలోరో వా హనం తనిఖీ చేయగా అందులో వెనుక బాగాన మూడు ప్లాస్టిక్ సంచుల నిండా 33 ప్యాకెట్ల గంజాయి లభించినట్లు సుమారు 60 కేజీలు ఉన్నట్లు దీని విలువ 12 లక్షల రూపాయలు ఉంటుం దని విలేకరులకు తెలిపారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా...

1.సీసా ప్రహల్లాద్, తండ్రి సీసా జగబంద్ వయసు 36, కులం ఎస్టీ ఆదివాసి నివాసం కంటి విలేజ్ బదేల్ పోస్ట్ పదువ మండల్, కోరపుట్ జిల్లా, ఒరిస్సా రాష్ట్రం

2. బైరాగి అప్పన్న తండ్రి మంగు బైరాగి, వయసు 36, క్యాస్ట్ ఎస్టీ ఆదివాసి బోక్ మెకానిక్, నివాసం కిటుబా, బర్డెల్ పోస్టు, కోరపుట్ జిల్లా ఒరిస్సా స్టేట్

3. సీసా మిథుల డాటర్ ఆఫ్ సోను సీనా వయస్సు 21 నివాసం మహద, బలేల్ పోస్ట్, మచ్ కూడా సబ్ డిస్ట్రిక్ట్ కోరాపూర్ జిల్లా, ఒరిస్సా స్టేట్

4. పంగి బాష్తో, డాటర్ ఆఫ్ ఫంగి పాదాలం, నివా సం మహద, బలేల్ పోస్ట్, మచి కూడా సబ్ డిస్టిక్, కోరాపూర్ జిల్లా వారిగా గుర్తించినట్లు తెలిపారు.

వీరు గత కొంతకాలంగా ప్రభుత్వ నిషేధిత గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు తరచుగా ఒరిస్సా నుండి తీసుకొని వచ్చి తెలంగాణలోని హైదరాబాద్‌లో అమ్ము కుంటామని అదే మాదిరిగా ఈరోజు కూడా గంజాయి ప్యాకెట్లను ఒడిస్సా నుండి తీసుకొని రాజమండ్రి విజయవాడ కోదాడ సూర్యాపేట దంతాలపల్లి మీదుగా హైదరాబాద్ కు వెళ్తుండగా పట్టుకోవడం జరిగిందని వీరు వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకొని తరలించుటకు వాడిన ఏపీ39%+%3761 బొలోరో వాహనాన్ని నిందితుల వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనపరుచుకొని నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. ఈ ముఠాను సీఐ సంజయ్ ఆధ్వర్యంలో తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్, దంతాలపల్లి ఎస్ఐ రాజు నెల్లికుదురు ఎస్ఐ క్రాంతి కిరణ్ లు చాకచక్యం గా వ్యవహరించి పట్టుకున్న సందర్భంగా ఎస్పీ అభినం దించారు. అంతేకాకుండా పోలీస్ సిబ్బందికి రివార్డుల ను కూడా ప్రకటించారు. వర్షాకాలం సమీపించిన నేపథ్యంలోప్రజలు ఎవరు కూడా అత్యవసరమైతేనే రోడ్లమీదకి రావాలని కోరారు. రోడ్ల మీదికి వచ్చినప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను పాటించి పోలీసు వారికి సహకరిస్తూ ప్రమాదాల బారిన పడకుండా రోడ్డుమీద వాహనాలను కనిపెట్టుకుంటూ జాగ్రత్తతో రోడ్డు దాటాలని కోరారు. విధి నిర్వహణలో మహబూబాబాద్ జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న తీరుకు రాష్ట్రంలో మంచి పేరు ప్రఖ్యాతు లు వస్తున్నాయని జిల్లాకు ఒక ప్రత్యేక ప్రాముఖ్యత ఏర్పడిందని అన్నారు. మీడియా కూడా గంజాయి వాడితే ఏర్పడే అనార్ధాలపై ప్రజల్లో చైతన్యం నింపేలా ఫోకస్ చేసి పత్రికల్లో వార్తలు రాయాలని పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు భాగ్యనగరంలో బోనాల జాతర

(మొదటిపేజీ తరువాయి..)

శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహా, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయం లో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆల యంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ శుక్రవారం తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్ర త్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నా రు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతు న్నట్టు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పా టు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ – 99592 26147, జేబీఎస్ – 99592 26143, ఎంజీబీఎస్ – 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవ చ్చని వివరించారు. సికింద్రా బాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

## ప్రభుత్వ సలహాదారులుగా కేశవరావు ప్రమాణస్వీకారం



(మొదటిపేజీ తరువాయి..)

ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దండుగుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆదం సృజన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్
- బుక్స్ పంపిణీ చేస్తున్న జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 20:** ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ నేత జంపన ప్రతాప్ అన్నారు. కంటోన్మెంట్ ఒకటవ వార్డు పరిధిలోని బాపూజీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవే టు పాఠశాలలకు దీటుగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జం పన ప్రతాప్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యుడు రాజేం దర్ గుప్త, లయన్ క్లబ్ అధ్యక్షులు నారాయణ తోపాటు మరికొందరు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు నోటు పుస్తకాలు, బిస్కట్లు తో పాటు, అరిగే రామ స్వామి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన బెం చ్‌లను వితరణ చేశారు. అనంతరం పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ... గతంలో మేమందరము ప్రభు త్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించామని ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య ను అభ్యసించిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని వారి హయాంలో విద్యార్థులను తీర్చిదిద్దితే దేశానికి సేవ చేయటానికి ఉపయోగపడతారని అన్నారు. నేటి అత్యాధునిక పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు వేషజా లకు పోయి ప్రైవేటు పాఠశాలల్లో వేలాది రూపాయలు వెచ్చించి ఫీజులు చెల్లిస్తున్నారని దీంతో ప్రభుత్వ పాఠ శాలలో మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు . అలా కాకుండా ప్రతి ఒక్కరు తమ పిల్లలను తమ బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉత్తమ విద్య ను అందించాలని తల్లిదండ్రులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకరానికి కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠ శాలలో ప్రైవేటు పాఠశాలకు దీటుగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించడం అభినందనీయమని అలాగే విద్యార్థుల తల్లిదండ్రులతో సలహాలు సూచనలు తీసు కోవడం అందుకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలకు ఎలాంటి అవసరం ఉన్న తనను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అజిత్ కళ్యాణ్, రామారావు, శ్రీకాంత్, వర ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ ఆశీర్వాదం, షడ్రిక్, శోభారాణి, పద్మావతి, హరినాథ్, సరిత తదితరులు పాల్గొన్నారు.







## ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 20



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కాంప్లెక్స్ సి ఆర్ పి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు సమావేశ ముఖ్య ఉద్దేశాన్ని ప్రధానోపాధ్యాయులు చందర్ సార్ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అలాగే సిఆర్పి మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులను బడికి పంపించాలని కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులను గ్రామస్తుల సమక్షంలో సన్మానించడం జరిగింది వచ్చే సంవత్సరం కల్లా పాఠశాలలో వంద మందికి పైగా విద్యార్థులు రావడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాల వాతావరణం చక్కగా ఉంది అని చెప్పారు ఉపాధ్యాయులు అందరూ తను బోధిస్తున్న విషయాలలో విద్యార్థులు ఎందుకు వెనుకబడి ఉన్నారో విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.

## జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిగా ఎం ఫిరంగి



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జులై 20

నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిగా ఎమ్ ఫిరంగి బదిలీపై రావడం జరిగినది సంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న ఎమ్ ఫిరంగి రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్న బదిలీలపై నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిగా జిల్లా కలెక్టర్ బానోత్ సంతోష్ ఆధ్వర్యంలో జాయిన్ కావడం జరిగినది. అదేవిధంగా ఇన్చార్జి గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న కమలాకర్ రెడ్డి బదిలీపై వికారాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సహాయాక అభివృద్ధి అధికారిగా వెళ్లడం జరిగినది.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేత

### ఎల్ఓసి అందజేసినందుకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు

ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 20:

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు గొప్ప వరమని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పికెట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ నియోజకవర్గంలో పలు ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను సంప్రదించారు.



వెంటనే స్పందించి రాష్ట్ర మరియు కంటోన్మెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ద్వారా ముగ్గురు బాధితులకు శస్త్ర చికిత్స నిమిత్తం, మూడు లక్షల 25 వేలు సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించి ఎల్ వో సి పత్రాలను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీ



గణేష్ అందజేశారు. శాస్త్ర చికిత్స చేయించుకోవడం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు నేపథ్యంలో ఉప్పల్ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ , ఉప్పల్:

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రాకూడదు, ఎడతెరిపి లేని వర్షాల కారణంగా డ్రైనేజీలు పొంగిపోయే పరిస్థితి ఉంది ప్రభుత్వ అధికారులు యంత్రాంగం ప్రజా ప్రతినిధులు అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ అలర్ట్ గా ఉండాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు అధికారులు హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటుచేసి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన ఆదేశించారు





## బోనాల పండుగకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

నేటి ఫోకస్ న్యూస్, బోడుప్పల్:

రానున్న బోనాల పండుగ సందర్భంగా బోడుప్పల్ ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని బోడుప్పల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్ అధికారులకు సూచించారు బంగారు మైసమ్మ గుడి దగ్గర రోడ్డు మరమ్మత్తుల గురించి సంబంధిత అధికారులతో కలిసి సందర్శించిన మేయర్ అజయ్ యాదవ్ ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైబుసుభాని దర్గాకు విరాళం



ఫోకస్ న్యూస్ పాతినిధి: జులై. 20.సిర్గాపూర్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలో ర్యాకల్ గ్రామంలోని కుమ్మరి గల్లీలోని మైబుసుభాని దర్గాకు తన సొంత డబ్బులతో సరిపడా రేకులను రాడ్లను మరియు ఏసీ కాలనీ లో గల పాండురంగస్వామి ఆలయానికి టైల్స్ ను విరాళంగా అందజేసిన సామజిక సేవ కారులు యువ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ గారు అనంతరం వారు మాట్లాతు ప్రతి ఒక్క గ్రామానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లా వేళల అందుబాటులో ఉంటాయని తెలియజేసారు. వారితో పాటుగా మాజీ జడ్పీటీసీ లక్ష్మి భాయి రవీందర్ నాయక్, పండరి, నర్సింలు, సాయిలు, గణేశ్వర్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట





### నాచారం ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా నాచారం ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని అలాగే నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ఫ్రీ స్కూల్ ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది ఈ వయసులో ఉన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని అందించి వారి జీవన విధానంలో అభివృద్ధి గురించి తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటల ద్వారా అందించే విద్యా విధానం గురించి, తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లలతో ఎలా ఉండాలో మొదలైన వాటి గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాచారం కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, అల్వాల్ సిడిపిఓ స్వాతి, సూపర్వైజర్ వెంకటరమణ, స్కూల్ టీచర్స్ మేకల స్వాతి, మాధవి, రమ, పూలమ్మ, నాయకులు సాయి జన్ శేఖర్,మేకల ముత్యంరెడ్డి, రాజబాబు, సంజన, శేఖర్, ఆశా వర్కర్స్, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# వాహనాలు తనిఖీ చేస్తుండగా 10 గ్రాముల డ్రగ్స్ తో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

**నేటి ఫోకస్ న్యూస్, మేడిపల్లి:**

బోడుప్పల్ గాయత్రి నగర్ ఏరియాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా 10 గ్రాముల డ్రగ్స్ తో వ్యక్తి పట్టుబడ్డాడు వివరాల్లోకి వెళితే. పోలీసులు తెలిపిన వివరాలు ఆధారంగా మేడిపల్లి ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో బోడుప్పల్ గాయత్రి నగర్ ఏరియాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ద్విచక్ర వాహనం మీద వస్తున్న గాయత్రి నగర్ కు చెందిన దినేష్ కుమార్ వయసు 27 సంవత్సరాల ఒక వ్యక్తిని పట్టుకుని విచారించగా అతని దగ్గర 10 గ్రాముల డ్రగ్స్ దొరికింది. వెంటనే ఆ వ్యక్తిని ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకుని అతనిపై చట్టపరమైన కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో మేడిపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జులై : 20**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని.. తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలు స్థానిక జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో శనివారం నాడు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముందుగా పాఠశాల నుండి విద్యార్థినీ విద్యార్థులు బోనాల ఊరేగింపును డప్పు వాయిద్యాలు శివశతుల పూనకాలు పోతురాజు విన్యాసాలు అమ్మవార్ల అలంకరణఆటపాటలతో దుర్గమ్మహా మందిరం చేరుకొనిహా బోనాలు సమర్పించడం జరిగింది. అమ్మవారి కృపతో విద్యార్థులను అందరిని మంచి మార్కులు సాధించేలా దీవించమని వేడుకున్నారుఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత రెడ్డిహా విద్యార్థిని



విద్యార్థులకు బోనాల పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్,సెక్రెటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, స్కూల్ టీచర్లు పాల్గొనడం జరిగినది.

# 2014లో ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపించాలి

### ప్రభుత్వానికి సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద డిమాండ్

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 20**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోఅప్పటి సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారి. అధ్వర్యంలో సదాశివపేట పట్టణ ప్రజలకు దాదాపు 5500 మందికి పట్టాలు పంపిణీ చేశారు. వాటికి. వెంటనే పొజిషన్ చూపించలని శనివారం నాడు సిపిఐ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి సీపీఐ పట్టణ కార్యదర్శి పి వినోద రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ పట్టాలు పంపిణీ చేసిన కొద్దిరోజుల్లోనే ఎన్నికల్లో రావడం ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో జగ్గారెడ్డి గారు ఇచ్చిన పట్టాలను టిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసింది దాదాపు 10 ఏళ్ల నుంచి పేదవాడి సొంతింటికల కలగానే మిగిలిపోయింది. 2023 ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోవచ్చింది 2014లో ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూయించాలని %ఎజూఅ% రాష్ట్ర ప్రభుత్వం న్ని డిమాండ్ చేస్తున్నాము ఎన్నో సంవత్సరం నుండి పేదవాడు సొంత ఇంటి స్థలం కోసం ఆశగా ఎదురుచూస్తున్న వారికి కలను తూర్పు ప్రకాష్ రెడ్డి గారు సహకారం చేయాలని సిపిఐ వారికి విజ్ఞప్తి చేస్తుంది ఇంకా ఈ కార్యక్రమంలో శంకరప్ప ముస్తఫా. యాకూబ్ అలి .దుర్గయ్య .పూలమ్మ రైమా బేగం .జ్యోతి .వెంకట్ శంకరమ్మ పాల్గొన్నారు